క్లుప్తంగా

అభినందనలు

సాలూరు: వైఎస్సార్ సీపీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలిగా నియమితులైన బి.పరిమళను డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర శనివారం అభినందించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె డిప్యూటీ సీఎంతో పాటు మంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావులకు కృతజ్ఞతలు తెలిపారు.

జూట్ ఫ్యాక్టరీ కార్మికుల దీక్ష విరమణ


దీక్షా శిబిరం వద్ద మాట్లాడుతున్న ఫ్యాక్టరీ కార్మిక జేఏసీ నాయకులు

సాలూరు: మండలంలోని జీగిరాం జ్యూట్ ఫ్యాక్టరీ కార్మికులు శనివారం దీక్ష విరమించారు. ఫ్యాక్టరీ కార్మిక జేఏసీ నాయకులు పువ్వల శ్రీనివాసరావు, అల్లు సూరప్పనాయుడు, ఎస్.వై. నాయుడు మాట్లాడుతూ, కార్మికులకు అండగా ఉంటానని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర హామీ ఇచ్చారని, అందుకే గత 47 రోజులుగా చేస్తున్న రిలేనిరాహార దీక్షను తాత్కాలికంగా విరమించామన్నారు. ఫ్యాక్టరీ తెరిపించేందుకు డిప్యూటీ సీఎం కృషి చేస్తానన్నారని, ఆయనకు తమ ధన్యవాదాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు సింహాచలం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి


టీకా కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డీఐవో జగన్‌మోహన్‌రావు

పార్వతీపురంటౌన్: వివిధ వ్యాధుల నిర్మూలనకు పిల్లల కోసం చేపడుతున్న టీకా కార్యక్రమాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డీఐవో) టి.జగన్‌మోహన్‌రావు కోరారు. ప్రతీ బుధ, శనివారాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సచివాలయాలు, ప్రభుత్వాస్పత్రుల పరిధిలో టీకా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. శనివారం పార్వతీపురం సౌందర్య నారాయణ మూర్తి నగర్ కాలనీలో పార్వతీపురం ఆర్‌డీవో కె.హేమలత కుమారులకు డీఐవో జగన్‌మోహన్‌రావు పర్యవేక్షణలో వైద్య సిబ్బంది టీకాలు వేశారు. పలు ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి రక్షణ కోసం పిల్లలకు షెడ్యూల్ ప్రకారం పూర్తి స్థాయిలో టీకాలు తప్పనిసరిగా వేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం సునీత తదితరులు పాల్గొన్నారు.

'బండారు' క్షమాపణలు చెప్పాలి


క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్న మహిళా నేతలు

సాలూరు: మంత్రి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీడీపీ నేత బండారు సత్యనారాయణ మూర్తి క్షమాపణలు చెప్పాలని జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ రెడ్డి పద్మావతి, ఏఎంసీ చైర్‌పర్సన్ దండి అనంతకుమారి, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పరిమళ డిమాండ్ చేశారు. ఇదే విషయమై శనివారం స్థానిక పట్టణంలోని విలేకరులతో మాట్లాడిన వారు అసభ్య పదజాలంతో ఆయన రోజాను అవమానించేలా మాట్లాడడం అత్యంత హేయమైన చర్య అని, ఇలాంటి వాతావరణం మంచిది కాదన్నారు. మహిళలను రెచ్చగొట్టే, కించపరిచే వ్యాఖ్యలు సరికావన్నారు.

దరఖాస్తు చేసుకోండి

పాచిపెంట: ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ పథకంలో భాగంగా సబ్సిడీపై రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని డీఆర్‌డీఏ, ఏడీ పి.సీతారాం కోరారు. శనివారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం జె.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మాస్త్రం తయారీపై అవగాహన


బ్రహ్మాస్త్రం తయారీని ప్రయోగాత్మకంగా వివరిస్తున్న ఏవో తిరుపతిరావు

పాచిపెంట: మండలంలోని పాంచాలి గ్రామంలో సీఆర్‌పీ తిరుపతినాయుడు ఆధ్వర్యంలో బ్రహ్మాస్త్రం తయారీపై శనివారం రైతులకు అవగాహన కల్పించారు. ఏవో తిరుపతిరావు మాట్లాడుతూ ప్రకృతి సేద్యం ద్వారా పంటకు పట్టే చీడపీడలు, తెగుళ్లను నివారించవచ్చన్నారు. ప్రతీ రైతు ప్రకృతి సేద్యం వైపు మళ్లాలని, ప్రకృతి వ్యవసాయం ద్వారానే ఆరోగ్యవంతమైన పంట, అధిక దిగుబడులు వస్తాయన్నారు. కార్యక్రమంలో డివిజనల్ యాంకర్ యశోదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం


పాచిపెంట: జగనన్న ఆరోగ్య సురక్ష బుక్‌లెట్లు అందజేస్తున్న డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర


బలిజిపేట: వంతరాంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం వద్ద అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగారావు

- డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

పాచిపెంట: ప్రజారోగ్యమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. శనివారం మండలంలోని మోసూరు గ్రామంలో సర్పంచ్ గండిపల్లి చంటి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సందర్శించిన ఆయన అక్కడి వచ్చిపోయే రోగులకు అందిస్తున్న వైద్యసేవలపై ఆరాతీశారు. శిబిరానికి వస్తున్న వారికి మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనా బాధ్యతలు చేపట్టిన తర్వాత నాడు–నేడు ద్వారా ప్రభుత్వాస్పత్రుల రూపురేఖలు పూర్తిగా మార్చి, రోగులకు నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. ప్రతీ గ్రామంలో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేసి, అందులో వైద్యారోగ్య సిబ్బందిని నియమించి, గ్రామీణుల ఆరోగ్యానికి భరోసానిచ్చారన్నారు. ఇప్పుడు ఫ్యామిలీ డాక్టర్ విధానం, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా అందరికీ వైద్య సేవలు అందేలా చూస్తున్నారన్నారు. గతంలోని టీడీపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ఆరోగ్యాన్ని పక్కనబెట్టిందని విమర్శించారు. అన్ని వర్గాలకు అన్ని విధాలా అండగా నిలవాలన్న సదుద్దేశ్యంతోనే


మక్కువ: కాశీపట్నంలో జగనన్న ఆరోగ్య సురక్ష బ్యాగులు అందజేస్తున్న మావుడి సోదరులు

సీఎం జగనన్న అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదుకుంటున్నారన్నారు. ఇదే గ్రామంలో రూ.9 కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణం శరవేగంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ఈ వంతెన ప్రారంభించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొల్లి పార్వతి, డిప్యూటీ డీఎంహెచ్‌వో శివకుమార్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డోల బాబ్జీ, జేసీఎస్ కన్వీనర్ తట్టికాయలు గౌరీశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ గండిపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

బలిజిపేట: మండలంలోని వంతరాం గ్రామంలోని జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే అలజంగి జోగారావు శనివారం సందర్శించి, రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యారోగ్య సిబ్బందికి సూచించారు. ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి


పార్వతీపురంటౌన్: వైద్యసేవలపై ఆరాతీస్తున్న ఏపీ టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్


పార్వతీపురంటౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష బ్యాగులు అందజేస్తున్న ఎమ్మెల్యే జోగారావు

లక్ష్యమని, వైద్యం ఆశించే ప్రతీ రోగికి అవసరమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 418 మందికి వైద్యసేవలు అందించామని వైద్యారోగ్య సిబ్బంది పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.బాలసన్యాసినాయుడు, ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, పార్టీ మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దారు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

మక్కువ: మండలంలోని కాశీపట్నం గ్రామంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని జెడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు రంగునాయుడు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి టి.జగన్‌మోహన్‌రావు శనివారం పరిశీలించారు. అక్కడి రోగులకు అందిస్తున్న వైద్యసేవలపై ఆరాతీశారు. అలాగే అక్కడి ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను సందర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రరావు, తహసీల్దారు ఎ.సూర్యనారాయణ, ఈవోపీఆర్‌డీ పి.దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురంటౌన్: మండలంలోని చినబొండపల్లి గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శనివారం సందర్శించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందేలా చూడాల వైద్యసిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఈ కార్యక్రమం ద్వారా 7 రకాల వైద్య పరీక్షలు చేయడంతో పాటు 151 రకాల మందులు పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసా అందుతోందన్నారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ ఎంపీపీ బి.రవికుమార్, జెడ్పీటీసీ ప్రతినిధి బలగ నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మి రమేష్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు భీమవలరపు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఆరోగ్య భద్రత..

సీతానగరం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. మండలంలోని చినబోగిలి గ్రామ సచివాలయంలో తహసీల్దారు ఎన్.వి.రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ శిబిరానికి వచ్చే వారికి మెరుగైన వైద్యసేవలు అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను సందర్శించి, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని తెలిపారు. శిబిరంలో ఎనిమిది మంది వైద్యులతో రోగులకు సేవలు అందిస్తున్నట్లు డీఐవో టి.జగన్‌మోహన్‌రావు తెలిపారు. ఇప్పటివరకు 501 మంది రోగులకు వైద్యసేవలందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి బి. శ్రీరాములునాయుడు, జెడ్పీటీసీ ఎం.బాబ్జీ, సర్పంచ్ కురమాన రాధ, ఎంపీటీసీ జి.బుజ్జి, పార్టీ మండల అధ్యక్షుడు బి.చిట్టిరాజు, స్టేట్ డైరెక్టర్ ఎస్.తిరుపతిరావు, ఐసీడీఎస్ పీవో సుగుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత

సాలూరు: మాజీ వైస్ ఎంపీపీ కుమారుడు చోడిపల్లి మాలతిదొర నుంచితమను కాపాడాలని కోరుతూ మండలంలోని కొదమ, చోర, చింతామల, మోనంగి, కుంజపాక, సిరివర, పోయిమల, లొద్ద, బందపాయి, మాసికవలస, మాసికచింతలవలస గ్రామాల అంగన్‌వాడీలు ఆదిలక్ష్మి, ముగతమ్మ, అరుణజ్యోతి, సీతమ్మ తదితరులు కోరుతూ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొరకు ఆయన స్వగృహంలో శనివారం వినతిపత్రం అందజేశారు. గతంలో టీడీపీ హయాంలో మాలతిదొర తల్లి వైస్ ఎంపీపీగా పనిచేసినప్పుడు ప్రతీ అంగన్‌వాడీ నుంచి నెలకు రూ.3 వేల చొప్పున వసూలు చేసేవారని తెలిపారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమను డబ్బులు అడుగలేదు కానీ గత 3 నెలల నుంచి మళ్లీ ప్రతీ అంగన్‌వాడీ కార్యకర్త రూ.5 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని, ఇవ్వకపోతే కలెక్టర్, ఐటీడీఏ పీవోలకు ఫిర్యాదు


డిప్యూటీ సీఎం రాజన్నదొరకు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

చేసి, మిమ్మల్ని ఉద్యోగాల నుంచి తీయిస్తానని బెదిరిస్తున్నారని వాపోయారు. చాలీచాలని జీతాలతో ఉద్యోగాలు చేస్తున్న తమకు అన్యాయం జరగకుండా చూడాలని, మాలతిదొరపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దాం

- ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే ఎందుకు ముఖ్యమంత్రి కావాలి కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

సాలూరు: సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దామని, ఆ దిశగా పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులంతా పనిచేయాలని డిప్యూటీ సీఎం, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర కోరారు. శనివారం స్థానిక పట్టణంలోని శివాలయం రోడ్డు దగ్గరలోని కల్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే ఎందుకు ముఖ్యమంత్రి కావాలి అనే కార్యక్రమంపై దిశానిర్దేశం చేసే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ నెల 11వ తేదీ నుంచి నవంబర్ 11 వరకు నిర్వహించే ఈ కార్యక్రమం అమలును ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలన్నారు. మండల స్థాయి నాయకులకు ఈ నెల 9వ తేదీన ముఖ్యమంత్రి కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో సమావేశం ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో మరోసారి వైఎస్సార్ సీపీ


సాలూరు: మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

గెలిచేలా, మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి అయ్యేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. టీడీపీ గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలు విస్మరించిన తీరు ఎండగడుతూ అధికార పార్టీ వైఎస్సార్ సీపీ ప్రజలకు చేసిన మేలును ప్రతీ ఇంటికి వెళ్లి, వివరించాలన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్న సీఎం జగనన్నకు మనమంతా అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో నేతలు రెడ్డి సురేష్, రెడ్డి పద్మావతి, దండి అనంతకుమారి, సువ్వాడ గుణవతమ్మ, దండి శ్రీనివాసరావు, భరత్‌శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

- ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురంటౌన్: మత్స్యకారులకు అండగా ప్రభుత్వం నిలుస్తోందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. మండలంలోని పెద్దబొండపల్లి తామర చెరువులో చేపపిల్లలను శనివారం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మత్స్యశాఖ పరిధిలోని డిపార్ట్‌మెంట్ ట్యాంకులు అన్నింట్లో మత్స్య సహకార సంఘాలు–బీసీ సంఘాలకు 40 శాతం సబ్సిడీ, ఎస్సీ సంఘాలకు 60 శాతం సబ్సిడీ కింద చేపపిల్లల సీడ్‌ను పంపిణీ చేశామన్నారు. పార్వతీపురం, సీతానగరం మండలాల ఎంఐ ట్యాంకులలో మొత్తం 1,33,000 చేపపిల్లలు విడిచిపెట్టడం జరిగిందన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి ఉచితంగా చేపపిల్లలు సరఫరా చేసి, మత్స్యకారుల జీవనోపాధికి, ఫిష్ ఆంధ్ర షాపుల ఏర్పాటు ద్వారా వారి వ్యాపారాభివృద్ధి, ఉపాధి కల్పనతో పాటు ప్రజలకు మంచి ప్రోటీన్ కలిగిన చేప ఆహారం లభిస్తోంద


చెరువులో చేపపిల్లలు విడిచిపెడుతున్న ఎమ్మెల్యే జోగారావు

న్నారు. 50 ఏళ్లు దాటిన మత్స్యకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీవేముల తిరుపతయ్య, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు చిన అప్పన్న, మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు, పార్వతీపురం మత్స్యశాఖ అధికారి వై. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

రూ.25 లక్షలతో రోడ్డు నిర్మాణం

బలిజిపేట: వంతరాం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి అంపావల్లి ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు చేపట్టిన బీటీరోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే జోగారావు శనివారం పరిశీలించారు. రూ.25 లక్షలతో సుమారు 450 మీటర్ల మేర రోడ్డు నిర్మిస్తున్నట్లు చెప్పారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మండలంలోని మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, పార్టీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

గణేశుని దర్శించుకున్న డిప్యూటీ సీఎం

సాలూరు: మండల కేంద్రంలోని అక్కేన వీధి, వెలమపేటలో కొలువైన గణేశుని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర శనివారం దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలు ఎల్లవేళలా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వేడుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేపట్టి, భక్తులకు స్వామి అన్నప్రసాదం పంచిపెట్టారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

సీతానగరం: గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు గ్రామస్తులు సహకరించాలని ఎస్‌ఐ కె.నీలకంఠం కోరారు. శనివారం మండలంలోని చినబోగిలి, పనుకుపేట, కె.సీతారాంపురం గ్రామాల్లో పర్యటించిన ఆయన గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ యువకులు చెడు వ్యసనాలకు బానిసకాకుండా మంచి విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. విద్యతోనే విజ్ఞానం సాధ్యమని, అందరూ బాగా చదువుకోవాలన్నారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యువతే చూసుకోవాలన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ అజెండా

- ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురంటౌన్: రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ అజెండా అని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. మండలంలోని చిన్నబొండపల్లి గ్రామంలో రూ.63 లక్షలతో ఇంటింటి కుళాయి ఏర్పాటు పనులు, ములగ పంచాయతీలో రూ.46 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి, గంగాపురం పంచాయతీలో రూ.15 లక్షల వ్యయంతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి శనివారం భూమిపూజ చేశారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఇంటింటి కుళాయిల నిర్మాణం చేయడంతో పాటు ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. త్వరలోనే వీటి నిర్మాణం పూర్తి చేసి, వచ్చే సంక్రాంతికి ప్రారంభిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఇదే ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ ఎంపీపీ బి. రవికుమార్, జెడ్పీటీసీ ప్రతినిధి బలగ నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మి రమేష్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు భీమవలరపు కృష్ణమూర్తి, జనరల్ సెక్రటరీ వి.గురురాజు, సర్పంచ్‌లు మడక కృష్ణవేణి, గండి శంకరరావు,


సీతానగరం: ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణ శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

ఎస్. శ్రీరాములునాయుడు పాల్గొన్నారు.

సీతానగరం: మండలంలోని కోటసీతారాంపురంలో రూ.50 లక్షల వ్యయంతో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణానికి, రూ.16 లక్షలతో ఇంటింటికీ తాగునీటి కుళాయిల నిర్మాణానికి ఎమ్మెల్యే అలజంగి జోగారావు శనివారం భూమిపూజ చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని ప్రభుత్వం, అధికార పార్టీ నేతలు అమలు చేయడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉడమల జయలక్ష్మి, ఎంపీటీసీ వై. అరుణకుమారి, జెడ్పీటీసీ ఎం.బాబ్జీ, ఎంపీపీ ప్రతినిధి బి.శ్రీరాములునాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు బి.చిట్టిరాజు పాల్గొన్నారు.

శరవేగంగా అభివృద్ధి పనులు


ఇంటింటి కుళాయి ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

సీతానగరం: మండలంలోని లచ్చయ్యపేట, అంటిపేట గ్రామాల్లో అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయి. లచ్చయ్యపేటలో సర్పంచ్ సీహెచ్ కృష్ణ, ఎంపీటీసీ ఎ.సింహాచలం ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటింటి కుళాయి పైపులైన్ పనులను ఎంపీపీ బి.శ్రీరాములునాయుడు, జెడ్పీటీసీ ఎం.బాబ్జీ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే అలజంగి జోగారావు చొరవతో ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో పనులు వేగవంతం అయినట్లు చెప్పారు. స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణంలో నిర్మిస్తున్న ఓవర్ హెడ్‌ట్యాంక్ నుంచి ప్రజలకు తాగునీరు అందించేందుకు పైపులైన్ వేస్తున్నట్లు చెప్పారు. నాలుగు రోజుల్లో పనులు పూర్తిచేసి అనంతరం కుళాయిలు, ట్యాప్‌లు అమర్చనున్నట్లు చెప్పారు.

అంటిపేటలో..

అంటిపేటలో జీజీఎంపీ నిధులతో సీసీ కాలువలు, సీసీరోడ్డు నిర్మాణం చేస్తున్నట్లు డీసీసీబీ డైరెక్టర్ కృష్ణంనాయుడు తెలిపారు. ఉపసర్పంచ్ జి.తిరుపతిరావు ఆధ్వర్యంలో జరుగుతున్న సీసీ రోడ్డు, కాలువ నిర్మాణ పనులను బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.తిరుపతిరావు, ఎంపీటీసీ నిర్మల, ఇంజినీరింగ్ అధికారితో కలిసి పనులను పరిశీలించారు. గ్రామంలో ఇంటింటికీ తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశామని, ఇప్పుడు సీసీరోడ్లు, కాలువలు నిర్మిస్తున్నామన్నారు.

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

మక్కువ: జాతీయ వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు శనివారం నిర్వహించారు. వన్యప్రాణుల సంరక్షణ, వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ 8, 9, 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు మండల అటవీ సెక్షన్ అధికారి కె.నారాయణరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాదరావు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ కచ్చితంగా అమలు చేయాలి

బలిజిపేట: ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఎంఈఓ–1 సామల సింహాచలం అన్నారు. బర్లి ప్రాథమిక పాఠశాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. భోజనాలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ కచ్చితంగా అమలు చేయాలని, వంట పాత్రలు, వంటగది పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలన్నారు. అనంతరం పాఠశాల రికార్డులు, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులతో సమావేశమై పలు సూచనలు చేశారు. హెచ్‌ఎం సత్యనారాయణ, సీఆర్పీలు ఉన్నారు.

ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలి

బలిజిపేట: ప్రతీ రైతు తమ పంటకు సంబంధించి, ఈ–క్రాప్, ఈకేవైసీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఏవో శ్రావణ్ సూచించారు. శనివారం మండలంలోని అజ్జాడ గ్రామంలో ఈ–క్రాప్ నమోదు ప్రక్రియను పరిశీలించిన ఆయన పంట నష్టపరిహారం, సున్నావడ్డీ రాయితీ, పంట విక్రయించుకునే అవకాశం ఈ–క్రాప్, ఈకేవైసీ నమోదు ద్వారా లభిస్తుందన్నారు.